హైదరాబాద్ వార్త



## హైదరాబాద్ మెట్రోకు మూడు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):** ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ (ఎల్ అండ్ టిఎంఆర్ హెచ్ ఎల్) ఒకే నెలలో మూడు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులను గెలుచుకుంది, ఇది పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) మోడల్ లో భారతదేశపు అత్యంత విజయవంతమైన మెట్రో రైలు ప్రాజెక్టుగా తన ఖ్యాతిని సుస్థిరం చేసింది. ఈ నెల 19న న్యూఢిల్లీలో జరిగిన ఈటీ నౌ ఇన్ఫ్రా ఫోకస్ సమ్మిట్‌లో, ఎల్ టిఎంఆర్హెచ్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ కేవీబీ రెడ్డి ఎడిటోరియల్ ఛాయిస్ అవార్డు పీపీపీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్"ను తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి కల్నల్ పరీక్షిత్ మెహ్రా చేతులమీదుగా అందుకున్నారు. హైదరాబాద్ మెట్రోను దేశంలోనే అత్యంత ఆదర్శప్రాయమైన పిపిపి ప్రాజెక్టు మెట్రో రైల్ ప్రపంచంలోనే అతిపెద్దదిగా గుర్తించారు. కాగా ఇంధన సామర్థం, స్థిరమైన పద్ధతులలో దాని మార్గదర్శక ప్రయత్నాలను గుర్తించి,



అవార్డులు అందుకుంటున్న దృశ్యం

ఎనర్జీ మేనేజ్మెంట్లో ఎక్సలెన్స్ అవార్డును సిఐఐ 26 వ జాతీయ అవార్డు గెలుచుకుంది. భారతదేశంలో మొదటి మెట్రో రైలుగా కంపెనీ అవతరించింది. కీర్తిని జోడిస్తూ, ఎల్ అండ్ టిఎంఆర్హెచ్ఎల్ ప్లాటినూ ను కూడా సాధించింది.

# శ్రీబాల నమోస్తుతే



### ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
### పలు ఆలయాలకు పోటెత్తిన భక్తులు
### శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో అమ్మవారు దర్శనం

**బేగంపేట సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహా కాళీ అమ్మ వారి ఆలయంలో సోమవారం శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయంలో వివిధ రకాలైన పూలతో అందంగా అలంకరించారు. శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ కమిషనర్ శైలజారామయ్యర్ జ్యోతి ప్రజ్వలన చేసి శరన్నవరాత్రి మహోత్సవాలను ప్రారంభించారు. సోమవారం ప్రారంభమైన మహోత్సవాలు అక్టోబరు 2 వరకు జరగనున్నాయి. సోమవారం ఉదయం గం 5.30నిలకు అభిషేకం నిర్వహించారు. ఉదయం గం 9లకు నవరాత్రోత్సవముల పూజలు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, అఖండ దీపస్థాపన, ఋత్విగ్వరణము, అంకురార్పణము, వాస్తుయోగిని, క్షేత్రపాలక నవగ్రహ సహిత కలశస్థాపన, దేవతాహ్వానములు మంగళవాయిద్యాలతో నిర్వహించారు. ఉదయం గం 9.30నిలకు అలంకార దర్శనం, గం 10.30నిలకు చండీ హోమము, సప్తశతి , వేదపారాయణములు, మధ్యాహ్నం గం 12.30నిలకు మధ్యాహ్నికపూజ, మహానివేదన, మహాదీపారాధన మంత్ర పుష్పము, తీర్ధ ప్రసాద వినియోగం చేసారు. సాయంత్రం గం 4నుంచి రాత్రి 10వరకు అలంకార దర్శనము కల్పించారు. సోమవారం శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మ వారి దర్శనానికి భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సహాయ కమీషనర్, ఈఓ గుత్తామనోహర్‌రెడ్డి, ఫౌండర్ ఫ్యామిలీమెంబర్ల ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.


బాలత్రిపురసుందరీ అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారు


శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభిస్తున్న దేవాదాయ శాఖ కమిషనర్ శైలజారామయ్యర్


పెద్దమ్మతల్లి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు

**పెద్దమ్మతల్లి దేవాలయంలో ..**

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 3 గంటలకు పెద్దమ్మతల్లికి అభిషేకం నిర్వహించారు. ఉదయం 9.05 గంటలకు ఆలయ వ్యవస్థాపక సభ్యులైన, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణువర్ధన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్స వాల్లో భాగంగా కలశస్థాపన, వేదపారాయణాలు, మధ్యాహ్నం మహా నివేదన, రాత్రి 8 గంటలకు పెద్దమ్మతల్లి ఉత్సవమూర్తికి పల్లకిసేవ, పవళింపు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు పసుపు వర్ణపు చీరలో బాలత్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చింది. నవరాత్రి ఉత్సవ ప్రారంభం నేపథ్యంలో భక్తులు ఉదయం నుంచే పోటెత్తారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసి పెద్దమ్మతల్లిని దర్శించు కున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారు మంగళవారం గాయత్రీ దేవి రూపంలో భక్తులకు దర్శనిమివ్వనుంది.


బల్కకంపేట అమ్మవారిని దర్శించుకున్న నందమూరి వసుంధర

**వెంకటేశ్వరస్వామి దేవాలయంలో..**

శ్రీనగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భ్రమరాంబ దేవి అమ్మవారు బాలాత్రిపురసుందరీదేవిగా దర్శనమిచ్చారు. ఈ వేడుకల్లో ఆలయ ఈవో యం. శ్రీనివాసవర్మ, ఛైర్మన్ సిపిరి అర్జున్‌యాదవ్‌తోపాటు బోర్డు సభ్యులు పాల్గొన్నారు. నేడు గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనిమివ్వనుంది.

**ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో**

**సంజీవరెడ్డి నగర్ :** బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో సోమవారం బాలత్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు దర్శినమిచ్చింది. ప్రముఖ నటుడు హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి అమ్మవారిని మిగతా 2లో

### సృహతప్పిన మహిళను కిడ్నాప్ చేసి
## హత్యాచారం

**ఆటో డ్రైవర్ల ఘాతుకం : నిందితుల అరెస్టు**

**అత్తాపూర్ సెప్టెంబరు 22 , ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ కిస్మత్‌పూర్‌లో దారుణ హత్యకు గురైన మహిళ హత్య కేసును పోలీసులు చేధించారు. పోలీసులు వివరాల ప్రకారం.... యాకుత్‌పూరకు చెందిన మహిళ రేష్మా బేగం హైదర్ గూడ వద్ద కల్లు తాగి సృహ కోల్పోయి పడి ఉండటం గమనించిన టౌలీచౌకికి చెందిన ఇద్దరు ఆటో డ్రైవర్లు ఆమెను ఆటోలో కిడ్నాప్ చేసి రాజేంద్రనగర్ కిస్మత్ పూర్ బ్రిడ్జ్ కిందకు తీసుకెళ్లారు. మద్యం సేవించి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా మర్మాంగంలో కర్రలు గుచ్చి అత్యంత క్రూరంగా హత్య చేశారు. సిసి టీవి ఫూటేజ్‌ల ఆధారంగా హంతకులను పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు రాజేం ద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు వివరించారు.



# వరుణదేవా దయలేదా?

### అటు ఉక్కపోత..ఇటు కుండపోత
### నగరంలో విచిత్ర వాతావరణం
### వదలని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం
### ఉరుములు..మెరుపులతో హడలెత్తిస్తున్న వరుణుడు
### నలుదిక్కులా కిలో మీటర్ల మేర నిలిచిపోతున్న వాహనాలు
### నిత్యం నగర పౌరులకు నరకయాతన

**హైదరాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** వద్దంటే వర్షం కురుస్తోంది..కుండతో పోసినట్టు..ఆకాశానికే చిల్లు పడిందా..మేఘాలు పగిలి ఒకేసారి పడిపోయాయా అనే విధంగా మరోసారి నగరంలో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయమయ్యాయి. ట్రాఫిక్ అతలాకుతల మైంది. జనజీవనం స్తంభించింది.సోమవారం సాయంత్రం భారీ వర్షంతో నగరంలో రహదారులను జలమయం చేసింది. ట్రాఫిక్ నిలిచిపోయి, తక్కువ ఎత్తులోని ప్రాంతాలు నీటమునిగాయి.రాత్రి నివాసాలకు చేరే సమయాల్లో వర్షం కురవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు.ద్విచక్రవాహనదారులు, పాదచారులు వర్షం నుండి తప్పించుకోవడానికి ఫ్లైఓవర్లు, దుకాణాల షెడ్ల కింద తలదాచుకోవాల్సి వచ్చింది. ప్రధాన రోడ్లన్నీ నదులను తలపించాయి.రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎస్సార్‌నగర్, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ , బోడుప్పల్, రామంతాపూర్, నాచారం, తార్నాక, రసూల్‌పురా, మధురానగర్, బోరబండ, యూసుఫ్‌గూడలో వర్షం పడింది. ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, మెహదీపట్నం, షేక్‌పేట్, లంగర్‌హౌస్, కార్వాన్, గోల్కొండ, ఖైరతాబాద్, లక్డీకపూరల్, మాదాపూర్, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, వివేకానందనగర్, హిమాయత్‌నగర్, కోఠి, సుల్తాన్‌బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, కాప్రా, నేరేడ్‌మెట్, మల్కాజ్‌గిరి, అల్వాల్,జియాగూడ,మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఫిలింనగర్, ఎల్‌బీనగర్, వనస్థలీపురం, నాగోల్, మల్కాజ్‌గిరి, జవహర్‌నగర్, కాప్రాలో భారీ వర్షం కురిసింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ నగరంలో దంచికొట్టిన వర్షంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. రాత్రి పొద్దుపోయే దాకా వాహనాలు ముందుకు కదలలేదు. ఖైరతాబాద్ నుంచి బేగంపేట్, మెహిదీపట్నం నుంచి గచ్చిబౌలి, గచ్చిబౌలి నుంచి కొండాపూర్, పంజాగుట్ట నుంచి గచ్చిబౌలి, కూకట్పల్లి నుంచి మియాపూర్, శేరిలిం గంపల్లి నుంచి హైటెక్ సిటీ, మాదాపూర్, హయ త్నగర్ నుంచి మలక్పేట, బషీర్ బాగ్ నుంచి కోఠి, ట్యాంక్బండ్ నుంచి ఎస్పీరోడ్, ఆర్పీరోడ్ వరకు భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, టోలిచౌకి, ఫిలింనగర్ ఏరియాల్లో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. మెహదీపట్నం రోడ్డులో కూడా భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి, తార్నాక-హబ్సి గూడ-నాచారం రోడ్డులోనూ ఇదే పరిస్థితి కనిపించింది. జూబ్లీహిల్స్ అపోలో రోడ్డులో ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వాహనదారులు నానా తిప్పలు పడ్డారు. ఒకపక్క వర్షం..మరో పక్క ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

**జూబ్లీహిల్స్ :** జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, శ్రీనగర్‌కాలనీ, వెంకటేశ్వర కాలనీ, ఫిల్మ్‌నగర్ ప్రాంతాలన్ని నీటితో నిండిపోయాయి. బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సమీపంలో వర్షపు నీరంతా రహదారిపై నిలిచిపోయింది. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సాయిప్రకాశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది రంగంలోకి దిగి నీటిని తరలించే ప్రయత్నం చేశారు. మిగతా 2లో


సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి సోమాజగూడలో రహదారులపై వరద నీటి దృశ్యం..


వరదనీటిని పరిశీలిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు

### భూగర్భ సంపులతో
## సత్ఫలితం

**నిమిషాల్లోనే వర్షపు నీటి కట్టడి**
**వేగంగా ట్రాఫిక్ క్లియర్..**
**పరిశీలించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** నగరంలో ఓమోస్తారు వర్షం పడిందంటే చాలు జంక్షన్‌లో, లోతట్టు ప్రదేశాల గుండా వెళ్ళే మార్గాలలో వరద నీరు భారీగా నిలిచి ట్రాఫిక్ ఇబ్బందులు నిత్యకృతం అయ్యే వి. గంటలకు కొద్దిగా ట్రాఫిక్ నిలిచిపోయేది నగరంలో ఇటీవల నిర్మించిన వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్స్ (భూగర్భ సంపులు)తో ఈ బాధల నుంచి విముక్తి లభిస్తుంది. ఖైరతా బాద్ ప్రాంతంలో సోమవారం సాయంత్రం ఒక్క సారిగా 7.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. భారీ వర్షానికి కేసీపీ జంక్షన్ కూడలిలో పెద్ద మొత్తంలో నీరు నిలిచింది. ట్రాఫిక్ జామ్ అయ్యింది. సాధారణంగా ఇక్కడ ఈ స్థాయి వర్షం పడితే నీరు నిలిచి 3 గంటల పైగా ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజలు ఇబ్బంది పడేవారు. ఈ జంక్షన్ వద్ద 3 లక్షల సామర్థంగల, ఖైరతాబాద్ వద్ద 7 లక్షల సామర్థం, మొత్తం ఈ రెండు ప్రదేశాల్లో 10 లక్షల సామర్థంగల రెండు హోల్డింగ్ స్ట్రక్చర్స్ (భూ గర్భ సంపులు) నిర్మాణం జీహెచ్ఎంసీ చేపట్టడంతో 20 నిమిషాల్లోనే లాగింగ్ అయిన వాటర్ క్లియర్ అయ్యింది. ట్రాఫిక్ సాధారణ స్థితికి వచ్చింది. కేసీపీ జంక్షన్ కూడలిలో వర్ష వల్ల భారీగా వరద నీరు నిలిచింది అన్న సమాచారం అందుకున్న వెంటనే జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ్ర జంక్షన్ కూడలిని సందర్శించారు.


● ఊరువాడ ఏకమై బతుకమ్మ ఆట

కూకట్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# క్షేత్రస్థాయికి వెళ్లండి

### ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తులను సత్వరమే జిల్లా అధికారులు స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. ముకుంద రెడ్డి, కదిరవన్ పలనితో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి

సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు శాఖల వారీగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వికలాంగులు, వయోవృద్ధులు వాట్సాప్ నెంబరు ద్వారా వచ్చే అర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అదే విధంగా ప్రజల సమస్యలను తెలుసుకుని దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ మిగతా 2లో

# కెపిహెచ్‌బి కాలనీలో స్వీయ సెక్యూరిటీ

### నిబంధనలు పాటించని హాస్టళ్లపై చర్యలకు అసోసియేషన్ నిర్ణయం

**కెపి హెచ్ బి కాలనీ, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** కెపిహెచ్‌బి కాలనీలో హాస్టళ్ల నిర్వహణ తీరు అభ్యంతరకరంగా ఉందని స్థానిక యువత గళమెత్తింది. జాన్ మోజెస్, సయ్యద్ రావెల్సా అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. కాలనీలో 600 హాస్టళ్లు నడుస్తున్నాయని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పలువురు యువతీ యువకులు బహిరంగా అసభ్యంగా ప్రవర్తించం వంటి విధానాలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ఈడబ్ల్యూఎస్ ఉన్న ప్రదేశాలలో హాస్టల్స్‌కి పర్మిషన్ ఇవ్వకుండా చూడాలని కాలనీ వాసులు అభిప్రాయపడ్డారు. ప్రతి గల్లీలో స్ట్రీట్ లైట్స్ వెంటనే ఏర్పాటు చేయాలని, సర్వీస్ రోడ్‌లో ఉన్న షాపుల వల్ల రోడ్లు ఆక్రమించడంతోపాటు వాహనాలు రాకపోకలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి తోపుడుబండ్లు కూడా అక్కడే ఉండడం వల్ల రోడ్డు ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాలనీలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు స్వీయ సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయాన్ని ట్రాఫిక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించాము. మిగతా 2లో

# 10న ఢిల్లీలో వేలాదిమందితో ధర్నా

### వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్

**సైఫాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఉన్న 75 లక్షల మంది పెన్షనర్ల డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ అక్టోబరు 10వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో భారీగా ధర్నా చేపడుతున్నామని, అలాగే దేశ వ్యాప్తంగా రైల్వే కార్యాలయాల ఎదుట పెన్షనర్స్ ధర్నా చేస్తారని నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సోమయ్య, ప్రతినిధులు యుగేంధర్, శ్రావణ్‌కుమార్, కృష్ణమూర్తి తదితరులు మాట్లాడుతూ కే ంద్ర ప్రభుత్వం తక్షణమే వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 8వ వేతన కమిషన్‌ను వెంటనే నియమించాలని, బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ పెన్షన్‌ను 2017 జనవరి 1వ తేదీ నుంచి అప్‌గ్రేడ్ చేయాలని, ఇపిఎఫ్ కనీస పెన్షన్‌ను 9 వేలుకు పెంచాలని, బ్యాంక్ పెన్షనర్ల పెన్షన్‌ను అప్‌డేట్ చేయాలని, కమ్యూటేషన్ డిడక్షన్‌ను మిగతా 2లో


సమావేశంలో మాట్లాడుతున్న సోమయ్య

## నిజాం కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



నిజాం కళాశాలలో జరిగిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న అధ్యాపకులు

**సైఫాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** నిజాం కళాశాల ప్రాంగణంలో కాలేజ్ సాహితీ, సాంస్కృతిక క్లబ్ ఆధ్వర్యంలో కో-ఆర్డినేటర్ ఎ.స్వాతి నేతృత్వంలో బతుకమ్మ ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో అన్ని విభాగాలకు చెందిన అధ్యాపకులు, భోదనేతర సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఉత్సహాంతో పాల్గొన్నారు. తెలంగాణ సంప్రదాయబద్ధంగా పూల పండుగను జరుపుకోవడం జరిగింది. ముఖ్యఅతిధిగా ఐపిఎస్ అధికారి, డిసిపి కె.శిల్పవల్లి పాల్గొన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ ఎ.వి.రాజశేఖర్, వైస్-ప్రిన్సిపల్ డా.ఎస్.రేణుకా, క్లస్టర్ కాలేజీ కో-ఆర్డినేటర్ డా.ఎం.రాధికా, అకడెమిక్ కో-ఆర్డినేటర్ డా.హేమాశ్రీ, కంట్రోల్ ఆఫ్ఎగ్జామినేషన్స్ డా.బి.పద్మ, పిఆర్ఓ డా.కవిత పాల్గొన్నారు.

## కన్నులపండువగా శ్రీసంగమేశ్వరస్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రోత్సావాలు ప్రారంభం



శరన్నవరాత్రోత్సవాల్లో శ్రీబాలాత్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చిన పార్వతిదేవి అమ్మవారు

**నాంపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణలోని గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న సుప్రసిద్ధ అతిపురాతన శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయంలో ఈరోజు శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. నేటి నుండి అక్టోబరు 2 గురువారం వరకు దేవాలయంలో వేంచేసియున్న అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకురాలైన పార్వతీ అమ్మవారికి అర్చకస్వాములు అత్యంత వైభవోపేతంగా నవరాత్రోత్సవాల అకురార్పణ చేశారు. నవరాత్రుల్లో పార్వతీ అమ్మవారు మొదటిరోజు సోమవారం శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవిగా భక్తజనులకు దర్శనమిచ్చారు. ఈ శరన్నవరాత్రోత్సవాల్లో ప్రతీరోజూ ఉదయం 5గంటలకు అమ్మవారి అభిషేకం; 9గంటలకు అమ్మవారి అలంకార దర్శనం; 10గంటలకు అమ్మవారి హవనము, లఘు పూర్ణాహుతి, మహానివేదన; మధ్యాహ్నం 12గంటలకు మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ; రాత్రి 6.30గంటల నుండి శ్రీ లలితా సహస్రనామార్చన, నివేదన, మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలుంటాయని వారు పేర్కొన్నారు. అమ్మవారి దివ్య అలంకారములలో భాగంగా రేపు 23 మంగళవారం శ్రీ గాయత్రిదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు కార్యనిర్వహాధికారి పి.లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

## కార్మికులంతా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**- నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి**



నార్సింగి మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్న దృశ్యం

**నార్సింగి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** కార్మికులంతా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్వచ్ఛతహీసేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న కార్మికులందరికి ఉచిత వైద్య శిబిరంను నిర్వహించి, అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు, అవసరమైన వారికి మందులు పూర్తి ఉచితంగానే అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులు ఎండ,వాన,చలిలను లెక్క చేయకుండా ప్రతీ రోజు ఉదయం ఆరు గంటలకే రోడ్లపైకి వచ్చి చెత్త ఎత్తడం, డ్రైనేజి సమస్యలు పరిష్కరించడం, తాగునీటిని వదులడం వంటి పనులు చేస్తున్నారని తెలిపారు. వారం రోజులు కార్మికులంతా తమ పనులకు దూరంగా ఉంటే వేలాది మంది ప్రజలు అంటు వ్యాధుల బారిన పడే ప్రమాదముందని, సకాలంలో మంచినీరు రాక అవస్థలు పడుతారన్నారు. ఇలాంటి కార్మికులు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఉచిత వైద్య శిబిరంను నిర్వహించి, వారికి ఆరోగ్య పరీక్షలు చేయించామని, మందులు పంపిణీ చేశామని వివరించారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నాగేంద్రబాబు, మెడికల్ ఆఫీసర్ సత్యారత్న, సూపర్‌వైజర్ లక్ష్మీ, ఎఎన్ఎంలు తేజ, జయమ్మ, శానిటరీ సూపర్ వైజ.ర్లు రాములో, వంశీ, రవి, హైమత్, రంజాన్ బాషా, అనిల్, జనార్ధన్‌రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు

## మున్సిపాలిటీలోని ఫైల్స్‌ను జాగ్రత్తగా భద్రపర్చాలని వినతి



మున్సిపల్ భవనంలోని అన్ని ఫైల్స్‌ను భద్రంగా ఉంచాలని కోరుతూ డిప్యూటీ డైరెక్టర్ శ్రీధర్‌రావ్‌కు వినతిపత్రం ఇస్తున్న మణికొండ ప్రతినిధులు.

**నార్సింగి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ భవనంలోని ఫైల్స్‌ను జాగ్రత్తగా భద్రపర్చాలని కోరుతూ మున్సిపల్ డిప్యూటీ డైరెక్టర్‌కు బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్‌లో కలుపుతున్నారని, కొత్త భవనంలోకి మారుస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయని, ఈ విధంగా మార్చే సమయంలో ఫైల్స్‌ను మిస్ అవ్వకుండా జాగ్రత్త పడాలని అధికారులకు విన్నవించామన్నారు. ఆఫీసులోని ఫైళ్లను ఒక చోటు నుంచి మరో చోటికి తరలిస్తుంటే గల్లంతయ్యే అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఐదేళ్ల మున్సిపల్ పాలకుల హయాంలో చేసిన అభివృద్ధి పనుల లెక్కలు, ఏడాది కాలం అధికారుల పాలనలో ఇచ్చిన ఇళ్ల నిర్మాణపు అనుమతులు, ఓసీలు, ఆస్థి పన్నుల వివరాలు గల్లంతయ్యే ప్రమాదమున్నట్లు మాకు విశ్వసనీయ సమాచారం ఉందని, అందుకే ముందస్తుగా ఈ విషయంపై జాగ్రత్త వహించాలని కోరుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు ధన్‌రాజ్, నరేందర్, కిరణ్, శ్రీకాంత్, భానుచందర్, సుమనళిని, విఠల్, బాబురావ్, దస్తగిర్ తదితరులు పాల్గొన్నారు.



హైదర్షాకోట్‌లో బతుకమ్మ ఆడేందుకు అందంగా బతుకమ్మలను ముస్తాబు చేసుకుంటున్న మహిళల దృశ్యం

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



అమ్మవారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి




ప్రకాశంనగర్ శ్రీభూలక్ష్మీ అమ్మ వారి ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేసిన దృశ్యం.



హోమంలో పాల్గొన్న నిరంజన్‌ముదిరాజ్ దంపతులు



బాలాత్రిపురసుందరీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో బ్రహ్మీఅలంకారంతో అమ్మవారు

**కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో..**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద డివిజన్‌లోని సుమిత్రానగర్ కనక దుర్గ అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవ రాత్రి ఉత్స వాలు సోమవారం ఘనంగా జరిగాయి. శరన్నవరాత్రోత్స వాలలో భాగంగా స్థానిక నాయకులతో భక్తులతో కలిసి మొదటి రోజు పూజల స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**బేగంపేట పరిధిలో..**

**బేగంపేట సెప్టెంబరు 22,ప్రభాతవార్త :** శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం బేగంపేట డివిజన్ ప్రకాశం నగర్ లో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఆలయంలో ప్రతి రోజు సాయంత్రం గం 7లకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని,ఆలయ నిర్మాణదాత,ధర్మకర్త విశాల్‌సుధాం తెలియజేసారు.సోమవారం సాయంత్రం అమీర్‌పేట నృత్యాంజలి అకాడమీకి చెందిన రజనీమయి చకిలం శిష్య బృందంతో కూచిపూడి నృత్య ప్రదర్శన,23న వరాహ సిస్టర్స్ కోలాటం గ్రూపుతో కోలాటం నృత్య ప్రదర్శన ,24న దత్త కూచిపూడి నాట్య కళాక్షేత్రం వారి శిష్య బృందంతో నృత్య ప్రదర్శన 25,26 అక్టోబరు 1తేదీల్లో దాండియా నైట్ 26న ఉదయం గం 10.30నిలకు సౌందర్య లహరి పూజ పారాయణం,27న శ్రీనివాస నృత్య నాటిక ప్రదర్శన,28న శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి కళ్యాణం,29న ఉదయం గం 10లకు సామూహిక అక్షరాభ్యాసం,30న ఉదయం సామూహిక చండీహోమం,సాయంత్రం బతుకమ్మ వేడుకలు, అక్టోబరు 2న శమీపూజ,రావణాసుర దహనం,దత్త కూచిపూడి నాట్య కళాక్షేత్రం గురువు పావని మఠం వారి శిష్య బృందంతో రామలీల నృత్య రూపక ప్రదర్శన ఉంటాయని తెలియజేసారు.

**కట్టమైసమ్మ ఆలయంలో.....**

బేగంపేట శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం బాలా త్రిపుర సుందరీదేవి అలంకారంలో అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయంలో ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ చెక్కల సుభాష్ తెలిపారు.అక్టోబరు 1న చండీహోమం,ప్రతి రోజు లలితా సహస్ర నామ కుంకుమార్చన ,108బంగారు పుష్పాలతో సువర్ణ పుష్పార్చన నిర్వహిస్తామన్నారు.

**అంబర్‌పేటలో..**

**హైదరాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** అంబర్‌పేట మహంకాళి అమ్మవారి దేవాలయంలో సోమవారం పవిత్రమైన దసరా శరన్నరాత్ర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. దుర్గా హోమం కిరణ్ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు చింతల నిరంజన్‌ముదిరాజ్, పుష్పలత దంపతులు పాల్గొన్నారు. వారికి దేవాలయం అర్చకులు ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాల వితరణ గావించడం జరిగింది. ఈ సందర్భంగా చింతల శ్రీనివాస్‌ముదిరాజ్ మాట్లాడుతూ ఈ దసరా శరన్నరాత్రోత్సవాల సందర్భంగా ప్రజల్లో మరింతగా భక్తిభావం పెరుగుతుందన్నారు. ఈ శరన్నరాత్రోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**చిక్కడపల్లిలో**

**చిక్కడపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వీధిలో నేతాజీ ఫ్రెండ్స్ అసొసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల ప్రారంభం సందర్భంగా సోమవారం అమ్మవారు బాలాత్రిపురసుందరీదేవి అలంకారంలో దర్శనమిచ్చినమిచ్చారు. అసొసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, అధ్యక్షుడు కందూరి కృష్ణ, చంద్రమోహన్‌గౌడ్, రాపర్తి రాజగోపాల్, తమ్మనకృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు కళ్యాణ ఆనందపీఠాధ్యక్షుడు 'ఆత్మబంధు' ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంత రాయశర్మ పర్యవేక్షణలో వారి శిష్యబృందం సభ్యులు నాగరాజు శర్మ, సాయినాధశర్మ సహకారంతో నిర్వహిస్తున్నారు. భక్తులు ఉత్సవాల్లో పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

**ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి ఆలయంలో..**

ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి ఆయలంలో శ్రీదేవి దసరా నవ రాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆలయం చైర్మన్ మారిశెట్టి నర్సింగరావు, ఈవో లక్ష్మారెడ్డి నేతృత్సవాలలో జరుగుతున్న ఉత్సవాలలో అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవి అలంకారంతో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో**

శ్రీశృంగేరి జగద్గురు మహాసంస్థానము నిర్వహణలో నిర్వహింపబడుతున్న ముషీరాబాద్‌లోని జ్ఞానసరస్వతి దేవాలయంలో సోమవారం అమ్మవారు బ్రహ్మీఅలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం ధర్మాధికారి కళావిఎస్. జనార్ధనమూర్తి, సీఈవో పి.ఎ.మురళీ నిర్వహణలో జరుగుతు న్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకం కార్యక్రమాన్ని నేతప్రర్వంగా నిర్వహించారు.కాగా సోమ వారం అమ్మవారు బ్రహ్మీ అలంకారంతో భక్తులకు దర్శనిమిస్తారు.కాగా ప్రతి రోజు అమ్మవారికి పల్లకీసేవ ఉంటుందని, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఆలయం కమిటీ కోరింది.

## ప్రజా కళాకారుడు షేక్ నాజర్ : శంకర్ నారాయణ



ప్రసంగిస్తున్న హాస్య అవధాని శంకర్ నారాయణ

**చిక్కడపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** తన గంభీర గళంతో వేలాది శ్రోతలను ముగ్ధులను చేసి ప్రజ ను చైతన్య పరచిన అద్భుత బుర్ర కథ కళా కారుడు షేక్ నాజర్ ప్రజా కళాకారుడు అని హాస్య అవధాని శంకర్ నారాయణ అన్నారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదికపై పద్మశ్రీ పురస్కార గ్రహీత బుర్రకథ కళాకారుడు షేక్ నాజర్ జయంతి సభ త్యాగరాయ గాన సభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శంకర్ నారాయణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా లో కుగ్రామం లో నిరుపేద కుటుంబంలో జన్మించిన నాజర్ కు మంచి స్వరం వరం గా వచ్చింది అన్నారు అయన తొలి రోజుల్లో భిక్షాటన కూలీ పనులకు వెళ్లి సంగీతం లో శిక్షణ పొందారు అని చెప్పారు హేతు వాది ఇన నాజర్ కు కమ్యూనిస్టు పార్టీ ప్రజా నాట్య మండలి వేదికలు కల్పించి అయన బుర్ర కథలకు ప్రాచుర్యం కల్పించారు అని వివ రించారు. కొన్ని సినిమాలలో నటించి బుర్ర కథ చెప్పినా అక్కడి వాతావరణం నచ్చక తిరిగి తన రంగస్థల కళను నమ్ముకున్నారని చెప్పారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ నాజర్ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ తో సత్కరించి అయన పట్ల తమ గౌరవం ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ నాజర్ కుమారుడు కళా రత్న షేక్ బాపూజీ, తెలంగాణ బుర్రకథ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండి రాజుల శంకర్, సాలం కృష్ణయ్య, సభ్యుడు ఎడ్ల ప్రేమేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఎన్ఎంలతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటోంది

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపణ**



సమావేశంలో మాట్లాడుతున్న వి.ఎస్.బోస్. చిత్రంలో ఎం.నర్సింహ్మా, ఎం.శ్రీనివాసమూర్తి, శ్రీరామాంజనేయులు తదితరులు

**సైఫాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో పనిచేస్తున్న ఎఎన్ఎంలను రాష్ట్ర ప్రభుత్వం యంత్రాలుగా భావించి వెట్టి చాకిరి చేయించుకుంటూ పని భారం మోపుతున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, ఎఐటియుసి సీనీయర్ నాయకుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. ఎఎన్ఎంలు వారు చదివిన చదువులకు ఆన్‌లైన్‌లో పనులు చేయడానికి ఏలాంటి సంబంధం లేదని, రోగులను పరిశీలించేందుకు, ప్రాథమిక వైద్య సహాయం అందించేందుకు నియమించబడిన వారితో ఆన్‌లైన్‌లో పనులు నిర్వహించుకుంటూ మానసిక వత్తిడికి గురి చేయడం సమంజసం కాదన్నారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఆన్‌లైన్ లో పని భారంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.ఎస్.బోస్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో పనిచేస్తున్న ఎఎన్ఎంలకు ఆన్‌లైన్ యాప్‌లను అప్లోడ్ చేసేందుకు అవసరమైన నెట్‌వర్క్, ఇతర సౌకర్యాలు లేకపోవడంతో రాత్రిభవళ్ళు కష్టపడి సిగ్నల్స్ వచ్చినప్పుడల్లా కొంత మేర పనులు నిర్వహిస్తూ వస్తున్నారని, ఒక్కొక్క యాప్‌లో 20 నుంచి 30 వరకు కాలమ్స్ ఉంటున్నాయని, వీటిని నింపేందుకు గంటల తరబడి సమయం వెక్షించాల్సి వస్తున్నదని విచారం వ్యక్తం చేశారు. రెండోవ ఎఎన్ఎంల యూనియన్ గౌరవ అధ్యక్షుడు తోట శ్రీరామాంజనేయులు తీర్మానాలను ప్రవేశపెడుతూ ఐహెచ్ఐపి, ఎంసిహెచ్ కిట్, హెచ్ఎంఐఎస్, యువిన్ యూవిన్ యూప్ లాంటి మొత్తం 13 యాప్‌లను వారు ఆన్‌లైన్‌లో నిర్వహించాల్సి వస్తున్నదని, ఇవన్ని పనిచేయడానికి రోజుకు 10 నుంచి 16 గంటలు సమయం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాసమూర్తి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బి.పద్మ, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, నాయకులు రాధాకుమారి, నీరజ, మంజుల పాల్గొన్నారు.

## బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో వైభవంగా దేవినవరాత్రి ఉత్సవాలు



**అత్తాపూర్ సెప్టెంబరు22 ,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటీ భవనంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాలత్రీపుర సుందరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది.వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజ కార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాల ధరించారు ఈ ఉత్సవాలు అక్టోబరు 2వ తేది వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.మొదటి రోజు బాలాత్రిపుర సుందరిదేవి అకారంతో మొదలైన ఉత్సవాలు రెండవ రోజు గాయత్రి దేవి, అన్నపూర్ణ దేవి ,శ్రీ కాత్యాయినీ దేవి,మహా లక్ష్మీదేవి,లలిత త్రిపుర సుందరి దేవి ,మహా చండిదేవి,సరస్వతి దేవి, దుర్గాదేవి,మహిసాసురవమర్ధిని దేవి,రాజరాజేశ్వరి దేవిగా ప్రతి రోజు అమ్మవారు పలు అవతారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు.కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బస్తీపెద్దలు,యువకులు ,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**ఆధ్యాత్మిక వాతావరణం...**

నవరాత్రి ఉత్సవాలలో భక్తులు ఉపవాసాలు పాటిస్తూ,శ్లోకాలు జపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.సాయంత్రాల్లో బతుకమ్మ ఆటపాటలు ,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.భక్తి ,ఆనందం,ఆధ్యాత్మికతతో కమ్యూనిటీ భవనం పరిసరాలు సందడిగా మారనుంది.

## ఆకట్టుకున్న సైన్స్‌ఫేయిర్



వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న ఇండియన్ ఇన్సిటీట్యూట్ కెమికల్ టెక్నాలజీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఎ.ఆంథోని

**చిక్కడపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థినీ విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయని ఇండియన్ ఇన్సిటీట్యూట్ కెమికల్ టెక్నాలజీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఎ.ఆంథోని అన్నారు. అశోక్‌నగర్‌లో గీతాంజలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు "ఫ్యూచర్ ఫియస్టా" పేరుతో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పరిసరాలలో ఉన్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారాలు ఆలోచిస్తే ప్రతి ఒక్కరూ ఒక శాస్త్రవేత్త అవ్వచ్చునని అన్నారు. వివిధ విషయాలకు సంబంధించిన అన్ని ప్రదర్శనలను ఎంతో ఓపికతో సందర్శించారు. ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ వర్కింగ్ ప్రాజెక్టులలో భాగంగా తెలుగులో ప్రాథమిక స్థాయి అక్షరాల విభాగం ఉన్నత స్థాయి గోల్కొండ కోట, చార్మినార్ కట్టడాలు హిందీలో సూర్య నమస్కారాలు, యోగ ఇంగ్లీషు, సేవ్ గర్ల్ చైల్డ్, తోలుబొమ్మలాట, మ్యాథ్స్, ట్రిగ్నామెట్రీ, నంబర్ పరేడ్, సైన్స్ లేజర్ సెక్యూరిటీ సిస్టం (ఏఐ) నంబర్ మ్యాజిక్ బాక్స్ సోషల్ మల్టీపర్పస్ భాక్రానంగల్ డ్యాం తదితర అంశాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. రెండు రోజులపాటు సాగిన ఈ ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రథమ, ద్వితీయ స్థానాల వారికి బహుమతి ప్రధానం చేయగా పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ఇచ్చారు.

## నగరంలో దేవిశరన్న నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**గోషామహల్,సెప్టెంబర్ 22 పభాతవార్త:** రాజస్థాన్ ప్రగతిసమాజ్,ఎగ్జిబిషన్ సొసైటి, ఎకానమిక్ కమిటి సంయుక్త ఆధ్వర్యంలో 53వ రామాయణమేళా ఉత్సవాలను ఘనంగా మేళా ఛీఫ్ కన్వీనర్ గోవింద్ రాఠి,కమల్‌నారాయణఅగర్వాల్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 22 పూజలతో ఉత్సవాలను ప్రారంభించారు. అక్టోబర్ 2వ తేది వరకు ఎగ్జిబిషన్ మైదానంలో కవిసమేళ్మనం, సుందర్‌కాండ, గర్బాదాండియా,రావణదాహనం తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈసమా వేశంలో గిరిధర్‌లాల్‌డాగా,మనోజ్‌జైస్వాల్,సుమీత్‌రాఠిలోపాటు తదితరులు పాల్గొన్నారు.కాగా భూలక్ష్మిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.స్వామివివేకనందనగర్ కనకదుర్గ దేవాలయంలోకూడా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## బాలాత్రిపురసుందరిగా దర్శనమిచ్చిన మహంకాళి అమ్మవారు



బాలాత్రిపుర సుందరిగా ముస్తాబైన అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారు బాలా త్రిపురసుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మహంకాళి ఆలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుఝామున అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు, హోమంలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో అంబర్‌పేట్ దేవస్థాన సమితి ఛీఫ్ అడ్వైజర్ కే.దుర్గాప్రసాద్‌రెడ్డి, ఛైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ ఛైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామని కమిటీ నాయకులు తెలిపారు.

## స్కూల్స్‌లో బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**జీడిమెట్ల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** సత్యవాణి విద్యానికేతన్ హై స్కూల్ ఎస్ ఆర్ నాయక్ నగర్, టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ స్కూల్స్‌లో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కొరస్పాండెంట్ టీ అరుణ కుమారి హాజరై శోభాయమానంగా నిర్వహించిన బతుకమ్మ పండుగను తిలకించి ఆనందించారు. విద్యార్థినిలు తయారు చేసిన తిరక్క పువ్వు బతుకమ్మలకు, ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థినిలు, ఉపాధ్యాయురాళ్లు ఇంద్రధనస్సు వలె రంగురంగుల, సాంప్రదాయపు పట్టు వస్త్రాలు ధరించి కోలాటం వేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం జయరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ టీ కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డిలు బతుకమ్మ, దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీబాల నమోస్తుతే

(మొదటి పేజీ తరువాయి)

దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆలయ సూరిండెంట్ హైమావతి, ఆలయ ప్రధాన అర్చకులు అనీల్ కుమార్, రంగాచారిలు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ పాలక మండలి సభ్యులు ముత్యాల హన్మంతరావ్, సురేశ్ వర్మ, ఎం.శ్రీధర్ గౌడ్, కొత్తపల్లి శంకర్ గౌడ్, ప్రమోద్ గౌడ్, ఉమారాణి, మహేష్, నాగరాజు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వరుణదేవా శాంతించవా?

(మొదటి పేజీ తరువాయి)

అలాగే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. బంజారా హిల్స్‌లోని పార్క్ హయత్ సమీపంలో, రోడ్ నంబరు 12లోని శ్మశాన వాటిక సమీపంలో రహదారులన్నీ నీటితో నిండిపోయాయి. బంజారాహిల్స్‌లోని ఎన్ఎఫ్‌సీఎల్ కూడలి వద్ద పశ్చిమ మండల ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ మోకాలి లోతు నీటిలో నిలబడి మరి విధులను నిర్వర్తించారు. జూబ్లీహిల్స్‌లోని పలు ప్రాంతాలు సైతం వర్షం కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. శ్రీనగర్‌కాలనీలోని పెట్రోల్ పంప్ ముందు నీరంతా నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం నీరు నిలిచిపోవడం వల్ల వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనాలు ముందుకు కదలక వర్షంలోనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## క్షేత్రస్థాయికి వెళ్లండి

(మొదటి పేజీ తరువాయి)

చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. సి.ఎం ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షి ంచి పెండింగ్లో ఉన్న అర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే పరిష్కరిం చాలని సూచించారు. ప్రజావాణిలో 167 అర్జీలు అందగా అందులో హౌసింగ్ శాఖ 99, పెన్షన్స్ 31, రెవెన్యూ 16, ఇతర శాఖలు 21 ఫిర్యాదులు వచ్చాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో, సికింద్రాబాద్ ఆర్డిఓ సాయిరాం, సిపిఓ డాక్టర్. సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. వెంకటి, హౌసింగ్ పి.డి. అశోక్ చక్రవర్తి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## రామ్‌కీ ఏజెన్సీకి రూ. లక్ష జరిమానా

**చెత్త తొలగింపులో నిర్లక్ష్యం వహించినందుకు జిహెచ్ఎంసి సీరియస్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ శానిటేషన్ పనుల్లో నిరక్ష ్యం వహించిన రామ్‌కీ ఏజెన్సీ పై చర్యలు తీసుకుంది. సోమవారం ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి ఏజెన్సీ పై రూ.1 లక్ష జరిమానా విధించారు. రోజువారీ తనిఖీలలో అలీజాపూర్ రోడ్ వద్ద (కర్వాన్, జూబ్లీహిల్స్ సర్కిల్స్ సమీపంలో) చెత్త సమయానికి తొలగించకపోవడాన్ని జోనల్ కమిషనర్ గుర్తించారు. సుమారు 200 మీటర్ల మేర చెత్త పేరుకుపోవడంతో ప్రజలకు ఇబ్బందులు, పరిస్థితులు ఏర్పడ్డాయి. అనేక మార్లు సూచనలు చేసినప్పటికీ, ఏజెన్సీ స్పందించకపోవడంతో జోనల్ కమిషనర్ జరిమానా విధించారు.

## హెపిహెచ్‌బి కాలనీలో స్వీయ సెక్యూరిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఇతర రాష్ట్రాల పార్టీల ర్యాలీలు, పుట్టినరోజు వేడుకలు, సినిమా హీరోల వేడుకలు సౌండ్స్ పెడుతూ స్థానిక నివాసులను ఇబ్బందులు పెట్టే అంశం గురించి పూర్తి చర్యలు తీసుకొని నివారించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్‌బి కాలనీలోని వివిధ ఫేస్‌లకు చెందిన వెంకట్ గౌడ్, అట్లూరి దీపక్, మగ్దుం భాయ్, దిల్షాద్, ముబీన్ భాయ్, దినేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 10న ఢిల్లీలో వేలాది మందితో ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

10 సంవత్సరాల 8 నెలల వరకు కుదించాలని, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రికమండేషన్స్‌ను వెంటనే అమలు చేయాలని, ఎన్‌పిఎస్, యుపిఎస్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, వయో వృద్ధులకు రైల్వేలో కన్సెషన్స్ తిరిగి పునరుద్ధరించాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను గాలికి వదిలి వేసి కార్పోరేట్ సంస్థలైన అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నదని, వేల కోట్ల రూపాయలు రుణాలను మాఫి చేస్తున్నదని వారు ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఎన్ని సార్లు వినతి పత్రాలను సమర్పించినప్పటికి పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

